యువత రాజకీయాల్లోకి రావాలి : కొల్లం ఎంపి

పటాన్‌చెరు, అక్టోబరు 17,ప్రభాతవార్త: జాతి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, రాజకీయాలను యువత సిరియస్‌గా తీసుకోవాలని కొల్లం లోక్‌సభ సభ్యుడు రేవల్యూషనరీ సోషలీస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి ఎన్ కే ప్రేమచంద్రన్ పిలుపునిచ్చారు. చెంజ్-మేకర్స్ పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరబాద్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం ఆయన అతిథిగా పాల్గొన్నారు. పరివర్తన కార్యక్రమాలపై దృష్టి సారించి, నాయకత్వం భారతదేశ భవిష్యత్తుపై తనకున్న లోతైన అవగాహనను గీతం విద్యార్థులతో పంచుకున్నారు.రాజకీయాల పట్ల యువత విముఖత చూపడం సరికాదన్నారు. రాజకీయ,పార్లమెంటరీ విషయాలలో వారి అవగాహన కల్పించడం అవశ్యమని, అటువంటి చోరవ ఫలవంతమైన ఫలితాలను ఇస్తుందని అంతిమంగా జాతి శ్రేయస్సు కోసం పార్లమెంటరీ, రాజకీయ వ్యవస్థలను బలోపేతం చేస్తుందని ఆయన హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డిఆర్‌పీ చంద్రశేఖర్, గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు మతుకుమిల్లి శ్రీ భరత్,ప్రొఫెసర్ డిఎస్‌రావు,ప్రేమచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికి కేటాయించండి

కలెక్టర్ వల్లూరి క్రాంతిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్

పటాన్‌చెరు, అక్టోబరు 17,ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని పరిశ్రమల నుండి కేటాయించబడిన సిఎస్ఆర్ నిధులను గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కేటాయించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కోరారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో ఎమ్మెల్యే జీఎంఆర్ కలిసి పలు అంశాలపై విజ్ఞాపన పత్రం అందించారు. ప్రధానంగా జిన్నారం, గుమ్మడిదల, పటాన్‌చెరు మండలాల పరిధిలోగల వందలాది పరిశ్రమలు లాభాల్లో కొంత భాగాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)కి కేటాయించి గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పరిశ్రమలు నెలకొల్పిన గ్రామాల పరిధిలోనే సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు రాక మాజీ ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 17 ప్రభాతవార్త: మహానీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకి జయంతి, కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమురం భీమ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి జయంతిని ఉద్దేశించి కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి హిందూ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, దాని ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారని, మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన మహా జ్ఞాని మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు. అనంతరం కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసి ఆత్మగౌరవానికి ప్రతీక కొమురం భీమ్ అని, జల్.. జంగల్.. జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారని తెలిపారు. తమ భూమిలో తమదే అధికారం అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. వాల్మీకి స్ఫూర్తితో ఎంతో మంది కవులు,రచయితలుగా మారరని తెలిపారు. కార్యక్రమంలో బిసి అభివృద్ధిశాఖ అధికారి షేక్ అహ్మద్, వాల్మీకి బోయ రాష్ట్ర అధ్యక్షులు బోయ రాములు,కలెక్టరేట్ ఏవో రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ కార్యాలయంలో...

వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. సీపీ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అద్భుతమైన రామాయణం గ్రంధాన్ని అందించిన మహానీయుడు అన్నారు. కార్యర్మమంలో పోలీసు అధికారులు మల్లారెడ్డి, యాదమ్మ,కిరణ్, శ్రీధర్‌గౌడ్, శ్రీధర్, మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

20న ఉమ్మడి మెదక్ జిల్లా ఖో-ఖో జట్ల ఎంపిక

చౌటకూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త: ఈ నెల 20వ తారీఖున ఉమ్మడి మెదక్ జిల్లా ఖో-ఖో జట్ట క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు మెదక్ జిల్లా అడ్‌హక్ కమిటి కన్వీనర్ వై మహేందర్‌రావు, సభ్యులు పోచప్ప, నాగరాజులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే బాల బాలికల క్రీడాకారులను ఎంపిక చేస్తామని, క్రీడాకారులు 18 సంవత్సరాల లోపు వయసు (22 నవంబరు 2006న లేదా తరువాత జన్మించిన) గలవారై ఉండాలన్నారు. నర్సాపూర్ టిటి డబ్లుఆర్ఎస్‌లో క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. 250 పాయింట్లకు మించి వయసు, ఎత్తు, బరువు ఉండకూడదన్నారు. పూర్తి వివరాలకు 9866546563/ 9440699225లను సంప్రదించాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28వ తారీఖు నుంచి 30వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే 43వ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలలో పోటీ పడాల్సి ఉంటుందన్నారు.

నర్సరీలను సిద్ధం చేయండి : ఎంపిడివో

జగదేవ్‌పూర్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): వచ్చే సంవత్సరానికి హరితహారంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీలను సిద్ధం చేయాలని జగదేవ్‌పూర్ మండల ఎంపిడివో బి.యాదగిరి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో యాదగిరి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీకి 3వేల నుండి 6వేల వరకు మొక్కలను పెంచే విధంగా నర్సరీలను సిద్ధం చేయాలని తెలిపారు. ముఖ్యంగా నర్సరీలలో ఈత, తాటి, మునగ, పలు రకాల పూల, పండ్ల మొక్కలను పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను రక్షించేందుకు వాష్ అండ్ వార్డ్స్‌ను ఎంపిక చేయాలన్నారు. వచ్చే వానకాలానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో కలిపి సుమారు ఒక లక్షా 3,500 మొక్కలు నాటే విధంగా చూడాలన్నారు. హరితహారంలో భాగంగా నాటిన ప్రతి ఒక్కను సంరక్షించాలని, ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఉపాధిహామీ కూలీల జాబ్‌కార్డులకు ఆధార్ కార్డు తప్పనిసరిగా లింక్ చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో రక్షిత మంచినీరు అందేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని, ప్రతి వాడ పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి.ఖాజా మొయినొద్దీన్, ఉపాధిహామీ ఏపీవో శైలజ, ఈసి సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో యాదగిరి

ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి శ్రీకారం

ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్‌తో కలిసి మంత్రి భూమి పూజ

సిర్గాపూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం.. వాసర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో పాఠశాల భవన నిర్మాణానికి భూమిని కేటాయించిన రైతులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజ నర్సింహా మాట్లాడుతూ పాఠశాలకు భూములు కేటాయించిన 15 కుటుంబాలకు మరోచోట భూమిని కేటాయిస్తామన్నారు.

రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. వెనుకబడిన నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇలాంటి పాఠశాలలు ఏర్పాటు కావడం శుభసూచికమన్నారు. ప్రతి ఒక్కరు చదువుకుని ప్రయోజకులుగా మారాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, టిఎస్ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్‌శెట్కార్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కార్, జిల్లా ఉన్నతాధికారులు, నియోజకవర్గంలోని మాజీ ప్రజా ప్రతినిధులు చ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వాసర్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి ఎంపి శెట్కార్‌తో కలిసి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 17 ప్రభాతవార్త: పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సీసీఐ, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సీసీఐ ద్వారా కొనుగోలుచేయటానికి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 36,142 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీ వరకు పత్తి కొనుగోళ్లు ప్రారంభించాలని, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనుగోలు జరపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో స్థానిక పోలీస్ అధికారుల నెంబర్లు అత్యవసర నెంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. తూనికలు కొలతల శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిమాపక శాఖ ద్వారా అగ్ని ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. కోటాలీ యాప్‌ను రైతులు డౌన్‌లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దత ధర రూ. 7,521 ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.యాప్ గురించి వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయితీ కార్యదర్శుల ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో మార్కెటింగ్ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, అగ్నిమాపక అధికారి వేణు, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్, జిల్లా రవాణా అధికారి జి. శ్రీనివాస్ రావు, మండలాల అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ధాన్యం కొనుగోలుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా నిర్వహించడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు, మండల వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ అధికారులకు కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు కలిగించకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తెచ్చిన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందించాలన్నారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో ప్యాడీ క్లీనర్లు, వేయింగ్ స్కేల్, మాయిశ్చర్ మీటర్, డయల్ కాలిపర్ తదితర ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 66 కొనుగోలు కేంద్రాల ద్వారా సన్నరకం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు డిఎస్ఓ తనూజ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెంటనే డిఎస్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7995050808, 7995050809, రాష్ట్రస్థాయిలో 1967, 18004250033 నంబర్లకు కాల్‌చేయాలన్నారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ గ్రేడ్‌కు 2300 చెల్లించడం జరుగుతుందన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,చిత్రంలో డిఎస్ఓ తనూజ

అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు

రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జహీరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో త్వరలో కాంగ్రెస్ కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర రవాణ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ పట్టణంలో జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ క్యాంప్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌తో కలిసి మట్లాడుతూ రాష్ట్రంలో కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ముఖ్యమంత్రి పరిశీలిస్తున్నారన్నారు. కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వ భూములు అందుబాటులో ఉంటే డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తామని చెప్పారు. శాసనసభ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో సైతం ఎంపిలకు కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని, అందులో భాగంగానే ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌కు క్యాంప్ కార్యాలయంను ప్రారంభించామని తెలిపారు. 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు పొందనివారు ఆధార్, రేషన్ కార్డులతో మండల పరిషత్ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. రుణ మాఫీ కానివారు రెండు లక్షల పైనఉన్న డబ్బులను చెల్లించిన వారికి రెండు లక్షల రూపాలయ రుణ మాఫీ అవుతుందన్నారు. రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేసిన ఘనత నాడు,నేడు కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఫీజు రియంబర్స్ బకాయిలను త్వరలోనే చెల్లిస్తామని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల చదువులకు ఆటంకాలు కల్పించవద్దని, కొందరు నాయకులు విద్యార్థులను రెచ్చగొడుతూ విద్యాసంస్థలను మూసివేతకు ప్రయత్నిస్తున్నారని, ఇది మంచిది కాదన్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు జహీరాబాద్ డిపోకు 5 బస్సులను మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకుపోగా స్పందించిన మంత్ర త్వరలో ప్రభుత్వం 1500 బస్సులను కొనుగోలు చేయనుందని, అందులో డిపోకు బస్సులను పంపుతామన్నారు. కార్యక్రమంలో సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి, ఎండి తన్వీర్, రామలింగారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతరావు పాటిల్, నరసింహారెడ్డి,మక్సుద్, కండెం నర్సింలు, ఎంజి రాములుయాదవ్, హర్షద్, జావిద్ అలీ, శుక్లవర్ధన్‌రెడ్డి, గున్నాల అశోక్ అప్పారావు, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జహీరాబాద్‌లో రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన దృశ్యం

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మండల కాంగ్రెస్ నాయకులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కాంగ్రెస్ నాయకులు

కొల్చారం, అక్టోబరు 17 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రం గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయానికి తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ గురువారం చేరుకొని దత్తాత్రేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పౌర్ణమిని పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి దర్శనం కోసం వెళ్లిన కొల్చారం మండల కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు మంత్రిని కలిశారు. ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పలకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అవసరమైన హైదరాబాద్‌కు వచిన తనను కలువమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) లకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. సమస్యలు పరిష్కరిచేందుకు ఎల్లప్పుడూ తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో జర్నలిస్టులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మీ నారాయణ గౌడ్, శివ కుమార్ గౌడ్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ముల రాజాగౌడ్, మహేష్ గౌడ్, సత్యం, శ్రీహరి, నాగరాజు తదితరులు ఉన్నారు.

సచ్చిదానంద స్వామిని దర్శించుకున్న స్పీకర్

సచ్చిదానంద స్వామిని దర్శించుకుంటున్న రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్

రామచంద్రాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎల్ఐజి కాలనీలోని గురుదత్త ఆశ్రమాన్ని గురువారం సాయంత్రం శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. ఆశ్రమానికి చేరుకున్న స్పీకర్ ప్రసాద్‌ను ఆశ్రమ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలో గణపతి సచ్చితానందస్వామిని స్పీకర్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండేలా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ముందుకు పరుగులు పెట్టేలా సచ్చితానంద స్వామిని వేడుకుంటూ స్వామి వారి ఆశీస్సులు అందుకున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు.

పిఆర్‌టియు ఆధ్వర్యంలో 'ఓటరు నమోదు'

మర్కుక్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మర్కుక్, చేబర్తి కెజిబివి పాఠశాలల్లో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు రేబల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్‌ల ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి పిఆర్‌టియు అధికార అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంగ మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. 2018 నవంబర్ 1 నుండి 2024 అక్టోబర్ 31 వరకు ఆరు సంవత్సరాల కాలంలో మూడు సంవత్సరాలు హైస్కూల్, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, కెజిబివి పాఠశాలల్లో, మోడల్ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న సిబ్బంది అందరూ ఓటరు నమోదుకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకొని మొదటి ప్రాధాన్యత ఓటును పిఆర్‌టియు అధికార అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు షాబుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్, యాదిరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రమణారావు, మండల మహిళా కార్యదర్శి భూజాత, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు పత్రాలను చూపుతున్న ఉపాధ్యాయులు

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

మర్కుక్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): అక్రమంగా తరలిస్తున్న 14 క్వింటాళ్ల రేషన్ బియ్యంను గురువారం మర్కుక్ పోలీసులు పట్టుకున్నారు. మర్కుక్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోత్ ప్రవీణ్ అనే వ్యక్తి టిజి30 టి0340 నెంబర్‌గల ట్రాలీ ఆటోలో అక్రమంగా 14 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారంతో మర్కుక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చేబర్తి గ్రామ శివారులో సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ రేషన్ బియ్యం ఎవరైనా అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించ

గాయత్రినగర్‌లో మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో మహిళలకై ప్రత్యేక జాబ్ మేళా నిర్వస్తున్నామని నిర్మాణ్ ఎన్జీఓ సంస్థ ప్రతినిధి ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్‌తో సంయుక్తంగా తాము ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ అర్హత కల్గిన మహిళలకు ప్రత్యేకించి ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ప్రముఖ ఐటీ కంపెనీలతో పాటు ఉత్పాదక రంగం, ఐటీస్, రిటైల్, ఫార్మా, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, బీపీఓ రంగాల నుంచి అనేక కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేయనున్నామని తెలిపారు. ఉత్తీర్ణతలు కల్గిన అభ్యర్థులకు స్పాట్ ఆఫర్లు అందజేస్తారని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు శుక్రవారం ఉదయం గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలలోపు గాయత్రినగర్ హరిహర క్షేత్రం దేవస్థానం సమీపంలోని ప్లాట్ నెం.42కు రావాల్సిందిగా కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు ఫోన్ నెం.91541 45734కు కాల్ చేయాలని సూచించారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 28లోపు ఉండాలని, విద్యార్హతలు తెలిపే విధంగా రెజ్యుమెతో పాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికేట్లు, ఆధార్, 2 పాస్‌పోర్టుసైజు ఫొటోలు వెంట తెచ్చుకోవాలని నిర్మాణ్ ఎన్జీఓ ప్రతినిధులు సంపత్, ప్రకాష్ తెలిపారు.

బస్తీల అభివృద్ధి కోసమే సొసైటీ ఏర్పాటు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఎస్సీఆర్ హిల్స్‌లోని ఉమ్మడి బస్తీలను అభివృద్ధి పర్చుకునేందుకు ఉమ్మడి బస్తీల డెవలప్‌మెంట్ ఫెడరేషన్ సొసైటీని ఏర్పాటు చేసుకోవటం జరిగిందని నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జంగిటి పుల్లని జ్ఞానేశ్వర్ అన్నారు. ఇందుకు గాను రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని శివమ్మ పాపిరెడ్డి హిల్స్‌లో సమావేశం నిర్వహించారు. శివమ్మపారిరెడ్డి హిల్స్(ఎస్సీఆర్ హిల్స్) ఉమ్మడి బస్తీల డెవలప్‌మెంట్ ఫెడరేషన్ సొసైటీని పేదలపాలిటి ఆత్మబంధువైన మాజీ మంత్రి సీఎల్పీ నాయకుడు పీ జనార్దన్‌రెడ్డి ప్రోత్సాహంతో 1994 సంవత్సరంలో 448 నెంబర్‌లో రిజిస్ట్రర్ నమోదైన ఈ సంఘంను తిరిగి ముక్తకంఠంతో అన్ని బస్తీల సహకారంతో అభివృద్ధిపర్చుకునేందుకు సెంట్రల్ కమిటీ అనబడే ఉమ్మడి బస్తీల కమిటీని పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఈ ఫెడరేష్ సొసైటీకి అధ్యక్షునిగి మహాత్మానగర్ వ్యవస్థాపన అధ్యక్షులు జంగిటి పుల్లని జ్ఞానేశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైంది. జ్ఞానేశ్వర్ తన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సలహాదారులను, వర్కింగ్‌ప్రెసిడెంట్లను, అడిషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఉపకార్యదర్శులను, ఆర్గనైజింగ్ సెక్రటరీలను, కోశాధికారిని నియమించారు. ఎస్సీఆర్ హిల్స్‌లోని 25 బస్తీలలో ఈ ఫెడరేషన్ సొసైటీ ప్రజలు సూచించే కార్యక్రమాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అండదండలతో, సహకారంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

వ్యాపారులతో జూబ్లీహిల్స్ పోలీసుల సమావేశం..

పంజగుట్ట, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా జూబ్లీహిల్స్ పోలీసులు వ్యాపారులతో ముందస్తుగా సమావేశమయ్యారు. చికెన్, మటన్, బీఫ్ వ్యాపారులతో గురువారం జూబ్లీహిల్స్ పోలీసులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి షాపులోనూ లోపల బయట రెండు సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మాంసం వ్యర్థాలను రోడ్లపై చెత్తకుప్పల్లో వేయకుండా కవర్లలో ప్యాక్ చేసి డంపింగ్ యార్డుకు పంపే విధంగా చూడాలన్నారు. వ్యర్థాలను నిరక్ష్యంగా పడవేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డీఐ మధుసూధన్, ఎస్ఐలు జానయ్య, హరీశ్వరరెడ్డి, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

క్యాథలిక్ గ్రేవ్ యార్డులో వసతులు కల్పిస్తాం

-ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన క్యాథలిక్ గ్రేవ్ యార్డు నిర్వాహకులు

సికింద్రాబాద్, అక్టోబర్ 17 ప్రభాతవార్తః నవంబర్ 2న నిర్వహించే హోల్ సోల్స్ డే పవిత్ర ఆత్మల దినోత్సవం సందర్భంగా అన్ని ఏర్పాట్లు జరిగేలా చర్యలు తీసుకుంటామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం బన్సీలాల్‌పేట్‌లోని బోయిగూడ క్యాథలిక్ గ్రేవ్ యార్డ్ నిర్వాహకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో కలిసి హోల్ సోల్స్ డే పవిత్ర ఆత్మల దినోత్సవం సందర్భంగా గ్రేవ్ యార్డుకు వేలాదిమంది వస్తారని, వారు ఎలాంటి అసౌర్యానికి గురికాకుండా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వసతులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గ్రేవ్ యార్డును శుభ్రపర్చడం, లైటింగ్, చెత్త, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా అధికారులను ఆదేశిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, ఫాదర్ ఆరోగ్యం హుజీ టార్చర్ జయరాజ్, పియర్ డిసిల్వా, సదాయ్‌రాజ్, నేతలు వెంకటేషన్ రాజు పాల్గొన్నారు.

బాలికలు పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

-డిఎల్ఎస్ఎ కార్యదర్శి,సెషన్ జడ్జి అరుణ కుమారి

కార్యక్రమంలో పాల్గొన్న డిఎల్ఎస్ఎ కార్యదర్శి, సెషన్ జడ్జి అరుణ కుమారి,

చార్మినార్,అక్టోబరు 17 ప్రభాతవార్త : బాలికలు అన్ని రంగాలలోను రాణించ వలసిన అవసరం ఎంతైనా ఉందని హైదరాబాద్ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ ఆధారిటీ కార్యదర్శి,సెషన్ జడ్జీ అరుణ కుమారి అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలిలోని అశ్రిత హోమ్‌ను గురువారం ఆమె సందర్శించారు. బాలికలకు పలు అంశాలపై జడ్జీ అరుణ కుమారి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జీ అరుణ కుమారి మాట్లాడుతూ బాలికలు మంచి క్రమ శిక్షణ,పట్టుదలతో చదువుకుంటే తప్పకుండ ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. బాలికలు తమ ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపిఒఐసి విజయ్ భాస్కర్,ఎస్ఐ భాస్కర్,సత్యనారాణ,అశ్రిత హోం ప్రోగ్రామ్ కన్వీనర్ వి.పర్వతాలు,టీమ్ సభ్యులు రాజేష్,స్వప్న,శిరీష, హెలెన్,శివమ్మ, నాగమణితో పాటు పలువురు పాల్గొన్నారు.

మనుషుల అక్రమ రవాణ నిర్మూలనలో అందరం భాగస్వాములవుదాం

- నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్

నార్సింగి, అక్టోబర్ 17 ప్రభాతవార్త : మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో అందరం భాగస్వాములం అవుదామని నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ శేరిలింగంపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో నార్సింగిలో రెండు రోజుల శిక్షణా తరగతుల ముగింపు సమావేశం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నాగపూర్ణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణ ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తుందని, వేలాది మంది యువతల జీవితాలను చిదిమేస్తుందన్నారు. ఈ అక్రమ రవాణాకు పేద, మధ్య తరగతికి చెందిన యువతులే సమిధలవుతున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు పేద యువతులకు మానవ అక్రమ రవాణా అంశంపై అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ ట్రాకింగ్ చాలా వేగంగా విస్తరిస్తుందని, యుక్త వయసులో ఉన్న బాలికలు, యువతులకు ఫోన్‌లు దూరంగా ఉంచాలని, ఫోన్ ద్వారా జరిగే నష్టంను వివరించాలన్నారు. సిడిపిఓ కవిత మాట్లాడుతూ ఈ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే ఆడ పిల్లలను రక్షించుకోవచ్చని తెలిపారు. ఉద్యోగం, ప్రేమ

నార్సింగిలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో పాల్గొన్న చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

,పెళ్లి,సినిమా అవకాశాల పేరుతో పేద, మధ్య తరగతికి చెందిన యువతలను ఉచ్చులోకి లాగి మోసం చేస్తున్నారన్నారు. అనంతరం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజ్వల సంస్థ గత 28.ఏళ్లుగా లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పని చేస్తుందని, ఇప్పటి వరకు 28,600 మంది యువతులను కాపాడి పునరావాసం కల్పించామని వివరించారు. యువతులను జాగృత పరిచి, మోసపోకుండా కాపాడుకునేందుకు ప్రజ్వల సంస్థ నిరంతరం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్‌లు నీలవేణి, ఇందిరా రాణి, ఉమారాణి, పద్మ, పద్మజ ప్రజ్వల ప్రతినిధులు సురేష్, ంబర్‌సింగ్, చెన్న కేశవ్, ఆశిత, దశరత్, ఉమా మహేశ్వరి, రజిత తదితరులు పాల్గొన్నారు.

మంచిమనస్సున్న మహరాజు దుగ్గిరాల సోమేశ్వరరావు

-తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త : దుగ్గిరాల సోమేశ్వరరావు గొప్పనటుడు, దర్శకుడు, కవి, రచయిత, వ్యాసకర్తగా బహుముఖీన ప్రతిభావంతుడు అన్నింటికీ మించి మంచిమనస్సున్న మహరాజు అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. కళ భగవత్‌దత్తమని, అందరికీరాదని, భగవంతుడి ఆశీస్సులుంటే అది సాధ్యమని అన్నారు. ఏమాత్రం అహంకారం లేకుండా ఒదిగివుంటూ ఎదుటివాడు ఎదుగుతూ ఉంటే ఆనందించే మనస్తత్వమున్న మహానుభావుడని, ఎంతోమంది నటీనటులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ టెలిఫోన్ సంస్థ ఉద్యోగిగా ఇంజనీర్‌గా పనిచేస్తూ ఎన్నో భవనాలు కట్టించినా పేర్గాంచిన సైఫాబాద్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ భవన నిర్మాణం ఆయన్ను కలకాలం గుర్తుచేస్తుందంటూ ప్రభుత్వంలో ఉండి ఏంచేసామని కాదు, చేసినపని ఎంతవరకు నిలిచి ఆదరణ పొంది మేలుజరిగిందనేది ముఖ్యమన్నారు. దుగ్గిరాల సోమేశ్వరరావు ఏపనైనా అంకితభావం, దీక్ష, సమయ పాలనతో చేసే మహోన్నత రంగస్థల నటుడు, దర్శకుడని విశ్రాంత డిజిపి హెచ్.జె.దొర ఘననివాళులర్పిస్తూ ఆయన పేరున రంగస్థల ప్రముఖులకు పురస్కారాలివ్వడం ఆనందంగా, ఆయన్ను స్ఫూర్తిగా ఉందని కొనియాడారు. రసరంజని, హైదరాబాద్, దుగ్గిరాల కుటుంబం సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవి

దుగ్గిరాల సోమేశ్వరరావు ఆత్మీయ పురస్కారగ్రహీతలతో హెచ్‌జె.దొర, కె.వి.రమణాచారి, సారిపల్లి, శాస్త్రి, మోహనసేనాపతి తదితర అతిథులు

ద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ప్రఖ్యాత నటుడు, దర్శకుడు, ఎన్‌టిఆర్ అవార్డు గ్రహీత దుగ్గిరాల సోమేశ్వరరావు 92వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పలువురు రంగస్థల ప్రముఖులకు దుగ్గిరాల ఆత్మీయ పురస్కారాలను ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. గురువారం రాత్రి సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిజిపి హెచ్.జె.దొర విచ్చేసి సభాప్రారంభకుడు డా. కె.వి. రమణాచారి, ఆత్మీయ అతిథులు బి.ఎం.రెడ్డి, ఎం. కామేశ్వరరావు, సోమేశ్వరరావు కుమారుడు డా. డిజిపి.శాస్త్రి, మోహన సేనాపతి తదితరులతో కలిసి సీనియర్ రంగస్థల నటులు సిహెచ్.నారాయణస్వామి, సుసర్ల కామేశ్వరశర్మ, కేతినీడి నటరాజ్, సత్కళాభారతి జి.సత్యనారాయణ, డా. బిహెచ్.పద్మప్రియలను ఘనంగా సత్కరించి రసరంజని దుగ్గిరాల సోమేశ్వరరావు ఆత్మీయ పురస్కారం ప్రదానంచేసి అభినందనలు తెలిపారు.

19న చార్మినార్ వద్ద సద్భావనా యాత్ర స్మారక దినోత్సం

-మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డు ప్రధానం

చార్మినార్,అక్టోబరు 17 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన చార్మినార్ వద్ద జరగనున్న సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి,టిపిసిసి వర్కింగ్ ప్రెశిడెంట్ డాక్టర్ జె.గీతారెడ్డికి సద్భావనా అవార్డును ప్రధానం చేయనున్నామని రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి ప్రధాన కార్యదర్శులు జి.ఆనంద్,సయ్యద్ ముజాహిద్ హుస్సేని,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్ తెలిపారు.శనివారం ఉదయం 10.30 గంటలకు చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సం ఉత్సవాలకు జరుగుతాయని వారు తెలియజేశారు.టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ గౌడ్ పార్టీ పతాకాన్ని ఎగురు వేయనున్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ,రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, దామోధర్ రాజా నర్సింహ్మాడి.శ్రీధర్ బాబు, డి.శీతక్క, మాజీ ఎంపి వి.హనుమంతరావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారు తెలిపారు .కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన వారు విజ్ఞప్తి చేశారు.మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 1990 అక్టోబరు నెల 19వ తేదీనచార్మినార్ నుంచి సద్భావనా యాత్ర ప్రారంభించారని,అప్పటి నుంచి ప్రతీ సంవత్సరం చార్మినార్ వద్ద సద్భావనా యాత్ర స్మారక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, వారు తెలిపారు.ప్రతీ సంవత్సరం చార్మినార్ వద్ద జరిగే కార్యక్రమంలో సద్భావనా అవార్డును సమితి తరుపున ప్రధానం చేస్తున్నామని, ఈ ఏడాది మాజీ మంత్రి టిపిసిసి వర్కింగ్ ప్రెశిడెంట్ డాక్టర్ జె.గీతారెడ్డికి సద్భావనా అవార్డును ప్రధానం చేయనున్నామని వారు వెల్లడించారు.

ఎవ్వరూ అధైర్య పడొద్దు అండగా ఉంటా : ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

-మూసి పరీవాహక ప్రాంతాల్లో ఎంపి, బిజెపి నేతల పర్యటన

అత్తాపూర్ అక్టోబరు17,ప్రభాతవార్త : ముసి పరివాహక ప్రాంతాల ప్రజలు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని అత్తాపూర్ డివిజన్ ముసి పరివాహక భరత్ ,టికెఆర్ కాలనీలలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే తొకల శ్రీనివాస్ రెడ్డి ,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌లతో కలిసి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పర్యటించారు.ఈ మేరకు అధికారులు ఇండ్లకు మార్కింగ్ వేయడంతో ఆ బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎంపి కొండా మాట్లాడుతూ....అధికారులు 5 ఏళ్ల క్రితం అన్ని విధాలుగా హద్దులు సర్వే నిర్ణయించారని ఇది ఉంది కబట్టే పేద ఇండ్లు నిర్మించుకున్నారని ఇప్పుడు కొత్తగా వచ్చి మార్కింగ్ వేయడం దుర్మార్గపు చర్య అని పేర్కొన్నారు. ముసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ఇండ్ల కూల్చివేతలపై కొండా విశ్వేశ్వర రెడ్డి ఆగ్రహం

వ్యక్తం చేశారు.పేదల ప్రజల మీద ప్రభుత్వం పెత్తనం చూపవద్దని కోటిశ్వరులపై చూపాలని సూచించారు. ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడా పెట్టి ఇండ్ల నిర్మించుకున్నారని ఇప్పుడు వారి ఇండ్లను కూల్చి రోడ్ల మీద పడిస్తే వారు ఎక్కడికి వెళ్లాలన్ని పేద ప్రజల జోలికి వస్తే సహించేది లేదని తేల్చిచెప్పారు.పేదల భాదను పట్టించుకోకుండా ప్రభుత్వం బలవంతంగా కూల్చివేతలకు పాల్పడితే లక్ష మందితో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఇళ్లు కొల్పోతున్న ప్రతి ఒక్కరికి మూడింతలు పరిహారం చెల్లించాకే ఇళ్లు ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలు ఎవ్వరూ భయపడోద్దని వారికి అన్ని విధాలు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు,ముసి బాధితులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానందను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదనరాజులు గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 132 డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సూదల సంపత్ గౌడ్, తోకల నగేష్‌రెడ్డి, ఎల్లయ్యగౌడ్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను వ్యభిచారం చేయమని కన్న తల్లి ఒత్తిడి

-ఇంటి నుంచి పరారీ..పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

అల్వాల్,అక్టోబరు 17 ప్రభాతవార్త: కన్న తల్లి మైనర్ కూతురిని వ్యభిచారం చేయమని ఒత్తిడి చేయడంతో ఇంటి నుంచి పరారై పోలీసులు శరణు కోరింది. ఇది తెలిసిన బాలిక తల్లి తన అనుచర గణంతో పోలీసు స్టేషన్‌కు వచ్చి సిబ్బందితో వాగ్వివాదానికి దిగడం చర్చాంశనీయంగా మారింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ వెంకటాపురంలో నివసించే నాగినా(40) మైనర్ కూతురిని వ్యభిచారం కూపంలోకి లాగడానికి ప్రయత్నించింది. భయంతో మైనర్ బాలిక ఇంటి నుంచి తప్పించుకుని అల్వాల్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నాగినాపై ఫోక్సో సెక్షన్‌లు కింద కేసు నమోదు చేసి గురువారం జైలుకు పంపించారు. బాలికను సఖి సెంటర్‌కు తరలించడం జరిగింది.

వార్ధక్య ఆలోచనే మనసుని ముసలివారిని చేస్తుంది : సినీనటుడు ప్రదీప్

సీనియర్ సిటిజన్స్‌ను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త: వార్ధక్య ఆలోచనే మనసుని ముసలివారిని చేస్తుందని, అందుచే కృష్ణశాస్త్రి కవిలో చెప్పినట్లు పడుచుగుండె ఎప్పటికీ ఉండేలా చూసుకోవాలని ప్రముఖ సినీనటుడు ప్రదీప్ అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళానుబ్బారావు కళావేదికలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వార్షికోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా సినీనటుడు ప్రదీప్ హాజరై సీనియర్ సిటిజన్స్ సిక్స్‌ప్యాక్ సూత్రాలను పాటించాలన్నారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, ఆర్థిక స్వాతంత్ర్యంపైన ఒకరు ఉన్నారన్న నమ్మకంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, మానవ సంబంధాలు కొనసాగించడం, తనకుతానే ప్రేరణ పొందడం ప్రతి వయోధికుడు పాటిస్తే జీవితం ఆనందమయం అని అన్నారు. ప్రధాన కార్యదర్శి మాచెర్ల రంగయ్య నివేదికలో పద్నాలుడు ఏళ్ళ క్రితం తమ అసోసియేషన్ ఆరంభమైందన్నారు. అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లయ్య తమ సంస్థ నిర్వహించిన సేవా కార్యక్రమాలను వివరించారు. సంయుక్త కార్యదర్శి నరసింగరావు స్వాగతం పలుకగా మురళీధర్, చంద్రబోస్, అభినందన భవానీ, పూర్వ డిఆర్ఓ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. తొలుత జైహింద్ సంస్థ సభ్యులు పలు సినీ గీతాలను ఆలపించారు. వివరించారు.

మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ విఎస్ఆర్ తదితరులు

చిక్కడపల్లి, అక్టోబరు 17 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్‌లను విస్మరించే ప్రసక్తేలేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పష్టం చేశారు. గురువారం రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వి.శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు కల్వగోపి, అజయ్ మూదిరాజ్, జోగిందర్, సిరిగిరి శ్యామ్, ఆటో శ్రీను, రమేశ్, సిరిగిరి కిరణ్, బాలరాజ్ గౌడ్, సదా, సత్యనారాయణ, వెంకటేశ్, శివ, మధు తదితరులతో పాటు పెద్దసంఖ్యలో కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే వారిని తప్పక గుర్తిస్తుందన్నారు. ప్రభుత్వ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరచాలని సూచించారు.

నాచారంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పర్యటన

సమస్యను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని పటేల్ కుంట చెరువును అదికారులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ పర్యటించారు. రూ. 80 లక్షల వ్యయంతో పటేల్ కుంట చెరువు వద్ద నిర్మించిన సివరేజ్ డైవర్శన్ పనులు పూర్తి అయినా ఉపయోగంలోకి తీసుకురాకపోవడంతో ఎమ్మెల్యే, కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేకర్ సందర్శించి ఇరిగేషన్ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. అనంతరం వారు చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగించేందుకు ఎఫ్‌టిఎస్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ కామనె ్వల్త్ పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన వైష్ణవిని అభినందిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్టు

సంజీవ్‌రెడ్డి నగర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎస్సార్‌న గర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేచర్ క్యూర్ హాస్పిట ల్ సమీపంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తుల కదలికలను గమనించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. మాధవరావు (20), రాకేష్ (23) అలెక్స్ (25) కేశవరావు (23) మాధవరావు, కేశవరావు ఇద్దరు సొంతం అన్నదమ్ములు. మాధవరావు రాకేష్, అలెక్స్ అనే ముగ్గురు స్నేహితులు. మాధవరావు, రాకేష్‌లు హైదరాబాద్‌లోని స్వాతిక రుచులు హోటల్‌లో సర్వీస్ బాయ్స్‌గా పనిచేస్తున్నారు. మాధవరావు సొంతూరు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు చెందిన మాధవరావు డియో స్కూటీకొని దానికి నెలవారి ఇన్స్టాల్మెంట్ పే చేయడానికి సులభమైన మార్గాన్ని ఎంచుకున్నారు. రాకేష్, మాధవరావులు స్నేహితులు కావటంతో రాకేష్ మాధవరా వు పాడేరు సమీపంలో గంజాయి పండిస్తున్నారు. దానిని తీసుకొస్తే చాలు నేను అమ్మిచ్చే స్తానంటూ రాకేష్ హామి ఇచ్చాడు. రాకేష్ హామీ మేరకు మాధవరావు 6.3కిలోల గంజాయిని తెప్పించి అమీర్‌పేట్‌లోని నేచర్‌క్యూర్ హాస్పిటల్ సమీపంలో అమ్మడానికి చూస్తుండగా, విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సార

వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్

మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త: ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని వరంగా అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి అని మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల రజితవెంకన్న వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది, చిత్తారి పద్మ, మ్యాదరబోయిన వేణుయాదవ్, శ్రీనివాస్, దొడ్డి శ్రీనివాస్, రాజు, గోవిందు రవి, బొల్లి కల్పన శ్రీనివాస్, భూక్య సరోజన, జనగామ రత్నమాల రవీందర్‌రావు, వల్లపు రాజు, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజనవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, లలిత, శ్రీలత, మేనేజరు బాలకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలఎల్లం, జాలిగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ భద్రత నరేంద్ర మోడీతోనే సాధ్యం

బిజెపి ఎస్సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్‌బాబు

మాట్లాడుతున్న శంకర్‌బాబు

హుస్నాబాద్ టౌన్, అక్టోబరు 17, ప్రభాతవార్త : దేశ భద్రత,అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యమౌతుందని బిజెపి ఎస్సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్‌బాబు అన్నారు.గురువారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో హమాలీ కూలీలు,దుకాణాల యజమానులు,సిబ్బందికి పార్టీ సభ్యత్వాలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మోడీ పాలనకు ఆకర్శితులై సభ్యత్వాలు తీసుకుంటున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి దేశ భద్రత, అభివృద్ధి కోసం అసాధ్యమైన సమస్యలను పరిష్కరించారని గుర్తు చేశారు. దేశంలో మోడీ ప్రభుత్వం నవ భారత నిర్మాణానికి అడుగులు వేస్తోందని దీనికి ప్రతీ ఒక్కరు మద్దతు పలకాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్,బిజెవైఎం పట్టణ అధ్యక్షులు రాజేందర్, చారీ, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేత

విద్యార్థినికి ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న కౌన్సిలర్

హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త : స్వచ్ఛత హి సేవా, స్వచ్ఛ హుస్నాబాద్ కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన తడి, పొడి చెత్త, ప్లాస్టిక్ వాడకంపై వ్యాస రచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎ.హర్షితకు గురువారం 11వ వార్డు కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ వెంకటయ్యతో కలసి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, వార్డ్ ఆఫీసర్ శారద పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జికి సత్కారం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణను సన్మానిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి

సిద్దిపేట రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన కేడం లింగమూర్తి గురువారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణను పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ లింగమూర్తి, హరికృష్ణ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, నాయకులు మహిపాల్‌రెడ్డి, సలీం, రాములు, ప్రవీణ్ పాల్గొన్నారు.

బిటి రోడ్లు మంజూరు చేయాలి

మద్దూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంపల్లి నుంచి వల్లంపట్ల, ఉప్పరోని గడ్డ గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని సీపీఎం జిల్లి కార్యవర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ధర్మారం, వంగపల్లి గ్రామాలలో సీపీఎం శాఖ మహాసభలను గురువారం నిర్వహించి ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మారం నుంచి రేబర్తి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని వంగపల్లి గ్రామం నుంచి వల్లంపట్ల వంగపల్లి నుంచి ఉప్పరనిగడ్డకు రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యాని పక్కన బెట్టి లద్దూనూర్,వంగపల్లి మధ్య బీటీ రోడ్డు మంజూరు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బీటీరోడ్డు మంజూరు చేయాలని లేనట్లయితే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, గుడ్ల రమేష్, కింగర్ల సత్తయ్య,కింగర్ల రాజయ్య,శ్రీను, ఐలయ్య, జక్కుల ఎల్లయ్య, కొండూరి లక్ష్మణ్, బియ్య రాజయ్య,కనకారెడ్డి, ఐలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టిఎన్‌జివో కృషి

సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరమేశ్వర్, విక్రమ్‌రెడ్డి

మాట్లాడుతున్న పరమేశ్వర్

సిద్దిపేట రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి ఉద్యోగులు కృషి చేస్తున్నారని టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, జిల్లా కార్యదర్శి కోమాండ్ల విక్రమ్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలో గురువారం నిర్వహించిన తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జిల్లాగా అవతరించిన సిద్దిపేటను ఉద్యోగులు ఎంతో కష్టపడి దేశానికి, రాష్ట్రానికి ఆదర్శంగా నిలిపేలా కృషి చేస్తున్నారని తెలిపారు. 75 ఏళ్ల నుంచి టిఎన్జీవోల సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. భవిష్యత్‌లో సంఘాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. సంఘం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు యూనిట్ల లో సభ్యత్వం త్వరగా పూర్తిచేసి సభ్యత నమోదును రాష్ట్ర సంఘానికి అందజేయాలన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం బకాయిఉన్న నాలుగు డిఎలు చెల్లించాలని, జిల్లాలో ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంఘాలచే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంనిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తీర్మానాలు చేశారు. సీపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లాలోని ఉద్యోగులకు కలెక్టరేట్ సమీపంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని 317 జీవోను రద్దు చేస్తూ జీవో ద్వారా బదిలీపై వెళ్లిన ఉద్యోగులను స్థానికత ఆధారంగా బదిలీలు చేయాలని, రెండో పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని జిల్లాలోని నీటిపారుదల శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని తీర్మానాలు చేశారు. సమావేశంలో సంఘం నాయకులు నిమ్మ సురేందర్‌రెడ్డి, అశ్వక్ అహ్మద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



శాసన మండలి ప్రతిపక్షనేతను కలిసిన మండల నాయకులు

శాసన మండలి ప్రతిపక్షనేతను కలిసిన నాయకులు

చిన్నశంకరంపేట, అక్టోబరు 17,ప్రభాతవార్త: శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎన్నికైన మాజీ స్పీకర్ మధుసుధనా చారిని భాగ్యనగరంలోని మండల కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు,మాజీ సర్పంచి మంచాల లక్ష్మన్‌లు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళ రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

మాట్లాడుతున్న ఎస్ఐ దామోదర్

మర్కుక్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు మహిళ రక్షణ చట్టాలపై మర్కుక్ ఎస్ఐ దామోదర్ గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నతంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాల్‌రెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం ఏఎస్ఐ శ్రీరాములు, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు రాంచంద్రారెడ్డి, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

యాసంగిలో వేరుశనగ పంట సాగు లాభదాయకం : ఎవో



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

మర్కుక్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): యాసంగిలో వేరుశనగ పంట సాగు లాభదాయకమని మర్కుక్ మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలపరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో రైతు జయకుమార్ సాగుచేస్తున్న వేరుశనగ పంటను పరిశీలించి నీటి, ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో వరికి బదులుగా రైతులు ఫ్రెంచి బీన్స్, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడుతో పాటు ఇతర కూరగాయ పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు విష్ణువర్ధన్, రైతులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

దుబ్బాక, అక్టోబరు 17, ప్రభాతవార్త: దుబ్బాక నియోజకవర్గంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డులు పిఎస్‌సిఎస్ ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఎస్‌సిఎస్ చైర్మన్ పేర్ల కైలాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌సిఎస్ డైరెక్టర్ కర్దూరి ప్రభాకర్ రెడ్డి, కొండి మైసారెడ్డి, గుండవెల్లి ఎల్లారెడ్డి, చెలకల మధుసూదన్ రెడ్డి, ఆశ బూదవ్వ, దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, మాజీ జెడ్పిటిసి కడతల రవీంధర్‌రెడ్డి, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్స్ ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, ఆస స్వామి రైతులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, కొత్త కిషన్ రెడ్డి, బండి రాజు, బాణాల శ్రీనివాస్, వేముల మలేశం గౌడ్, దేవుని రాజు, పడాల నరేష్, మజీద్ కమీటి అధ్యక్షుడు ఖలీల్, సంఘం ప్రభాకర్, యాదగిరి, దేవరాజు, గుండబోయిన వంకటేశ్వర్లు, పెంటమ్ రామచంద్రం, హమాలీ కార్మికులు పిఎస్ఎస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్త ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రాజమౌళి

దుబ్బాక ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్ టౌన్, అక్టోబరు 17(ప్రభాతవార్త): దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగను పురస్కరించుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయ నిర్వాహకులను సన్మానిస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో గల సాయిబాబా ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా అర్చన, అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సాయిబాబా అనుగ్రహంతో అందరూ బాగుండాలని అన్నారు. ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తూ ప్రజలలో భక్తిభావం పెంపొందిస్తున్న ఆలయ నిర్వాహకులను అభినందించారు. యువ నాయకుడు ఎన్‌సి.సంతోష్ ఆధ్వర్యంలో నిర్వాహకులు నర్సింహారెడ్డి, తోట అమరేందర్‌రావు, సుధాకర్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించారు.

కథల పోటీలలో విద్యార్థుల ప్రతిభ

చిన్నశంకరంపేట, అక్టోబరు 17,ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలలో చందంపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి హర్షిత జిల్లా స్థాయి కథల పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబర్చి మొదటి బహుమతి గెలుచుకుంది. విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.

మున్సిపల్ 7 వ వార్డులో చిల్డ్రన్ పార్కు భూమిపూజ

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 17, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ 7 వ వార్డులో దాదాపు ఆరు లక్షల రూపాయల నిధులతో చిల్డ్రన్ పార్కు అభివృద్ధికి చైర్మన్ బి. కొండల్‌రెడ్డి గురువారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ తదితర సదుపాయాల కల్పించనున్నట్లు తెలిపారు. చైర్మన్ తోపాటువైస్ ఛైర్మన్‌రెడ్యానాయక్, కౌన్సిలర్ ఆకిటి శైలజారెడ్డి, స్థానికనాయకులు ఆకిటి బాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

పోచారంమున్సిపల్ కార్యాలయం వద్ద వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి చైర్మన్ కొండల్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు బి.హరిప్రసాద్‌రావు, బాలగోని వెంకటేశ్ గౌడ్, నాయకులు ఆకిటి బాల్‌రెడ్డి, మేనేజర్ అంజన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా వాల్మీకి జయంతి

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబరు 17,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్‌లో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా లాల్‌పహాడ్ ముఖ్యకూడలీలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోయ కుర్మయ్య, నర్సింహాలు, యాదయ్య, చంద్రయ్య, సురేష్, మల్లేష్, చెన్నయ్య, జంగయ్య, పాల్గొన్నారు.

నారపల్లిలో పొల్యూషన్ బోర్డు అధికారుల పర్యటన

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 17, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు గురువారం పర్యటించారు. మున్సిపల్ పరిధిలోని నారపల్లి పెద్ద చెరువును పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సందర్శించి వాటర్ శాంపిల్‌ను సేకరించారు. పెద్ద చెరువులోకి చెంగిచెర్ల జంతువధశాల నుండి వెలువడే కాలుష్యకారకాల వల్ల చెరువులోని నీరు కాలుష్యమయి ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారని పొల్యూషన్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చైర్మన్ కొండల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు మహేశ్, కోఆప్షన్ సభ్యుడు అక్రం అలీ, నాయకులు సుర్వీ శ్రీనివాస్ గౌడ్, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, ఆకిటి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

బొంరాస్‌పేట్/దుద్యాల్,అక్టోబరు17,ప్రభాతవార్త : ఈనెల 19,20వ తేదిన తాండూర్‌లో నిర్వహించే సిపిఎం జిల్లా మహాసభలను విజయ వంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య అన్నారు.ఈ సందర్భంగా దుద్యాల్ మండల కేంద్రంలో సిపిఎం మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19,20వ తేదిలలో తాండూర్‌లో సిపిఎంజిల్లా మహాసభలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా పేదలు,కార్మికులపైన నిత్యవసర వస్తువుల ధరలు పెంచి వారిపైన తీవ్రభారం వేస్తున్నాయని అన్నారు. కార్మికులకు 26వేల కనీస వేతనం ఇవ్వడంతోపాటు రైతులకు గిట్టు బాటు ధరను కల్పించాలన్నారు. ఈ మహాసభల కార్యక్రమంకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర నాయకులు పాల్గొం టారని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని అయన కోరారు. సిపిఎం నాయకులు మల్లయ్య, సాయిలు,ెంటప్ప,విజయ్‌కుమార్, నర్సిములు పాల్గొన్నారు.



తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో బిఆర్ఎస్ చేర్యాల నాయకులు

సమావేశానికి తరలివెళ్లిన బిఆర్ఎస్‌వి నేతలు

చేర్యాల, అక్టోబరు 17, ప్రభాతవార్త : తెలంగాణ భవన్‌లో రాష్ట్ర బిఆర్ఎస్ నేతలు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి చేర్యాల బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు. గురువారం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పిలుపు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచన మేరకు చేర్యాల నుండి బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్, సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, తాండ్ర సాగర్‌లు హాజరయ్యారు.ఈ సమావేశానికి ముఖ్యతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని నియోజకవర్గ కేంద్రాల్లో కళాశాల విద్యార్థి కమిటీలు ఏర్పాటు చేయాలని,త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించే విధంగా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు,ఇంచార్జీలకు బాధ్యతలు అప్పగించనున్నట్లు కేటిఆర్ తెలిపారన్నారు.

సివిల్ కోర్టు భవనాన్ని సందర్శించిన జిల్లా మెజిస్ట్రేట్

సివిల్‌కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా మెజిస్ట్రేట్ లక్ష్మీశారద

అల్లాదుర్గం, అక్టోబరు 17 ప్రభాతవార్త : అల్లాదుర్గంలో నూతనంగా ఏర్పాటు కానున్న సివిల్ కోర్టుభవనాన్ని గురువారం మెదక్ జిల్లా మెజిస్ట్రేట్ లక్ష్మీశా రద సందర్శించారు. ఈ సం దర్భంగా భవనంలోని ప్రారంభోత్సవ పనులను ఆమె సమీక్షించారు. ఈ నెల 19న హైకోర్టు జడ్జి చేతులమీదుగా ప్రారం భోత్సవం ఉండడంతో కోర్టు భవనంలో మౌలిక వసతుల కల్పన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య ఎస్సై ప్రవీణ్‌రెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుబాష్ చంద్రగౌడ్ అడ్వకేట్ కోకొండ శ్రీనివాస్ అశ్విన్‌కుమార్ అడ్వకేట్ అల్లాదుర్గం నియోజకవర్గసాధన సమితి అధ్యక్షుడు బ్రహ్మం ఆర్ఐ సందీప్ అల్లాదుర్గం కార్యదర్శి ప్రభాకర్ నాయకులు నక్క సూర్యకుమార్ మద్దూరు సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): మర్కుక్ మండలం నర్సన్నపేట గ్రామానికి చెందిన యెంబరి బాల్‌నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా విషయం తెలుసుకున్న మండల మాజీ ఎంపిపి పాండుగౌడ్, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మాజీ వైస్ ఎంపిపి మంద బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి నరేందర్‌లు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.35వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మృతుని కుటుంబాన్ని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణ ఉన్నారు.

108,102 ఉద్యోగ మిత్రుల ఆర్థిక సహాయం

దుబ్బాక, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండలంలోని 108లో ఫైలట్ (డ్రైవర్)గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కైరం కొండ లింగం కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 108, 102, ఫస్ ఉద్యోగ మిత్రుల అందరి సహకారంతో బాధిత కుటుంబానికి రెండు లక్షల తొమ్మిది వేల ఐదు వందల ముపై ఐదు రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సిద్దిపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫ్‌రోజ్, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగాల అధ్యక్షుడు బాలాజీ నాయక్, కార్యదర్శి దేవేందర్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రవీందర్, దుబ్బాక 108 సిబ్బంది ఎల్లప్ప, ప్రభాకర్, నాగరాజు, స్వామి, జిల్లా ఉద్యోగ సంఘలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దుబ్బాక, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని ధర్మాజీపేటలో గ్రామంలో దుబ్బాక మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ తండ్రి కర్ణంపల్లి పర్ష గౌడ్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

విజేతగా నిలిచిన చిట్టోజిపల్లి జట్టు

చిన్నశంకరంపేట, అక్టోబరు 17,ప్రభాతవార్త: మండల పరిధి శాలిపేటలో ఉప్పరి గణేష్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గత నెల 10ర అతని కుటుంబసభ్యులు ప్రారంభించారు. మొత్తం 22 జట్లు తలపడగా చిట్టోజిపల్లి,శాలీపేట గ్రామాలు ఫైనల్‌కు చేరుకున్నాయి. గురువారం ఫైనల్ ఆటలో గెలిచిన శాలిపేట జట్టుకు రూ.10వేల నగదు, రన్నర్‌గా నిలిచిన చిట్టోజిపల్లి జట్టుకు రూ.5వేల నగదును నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వేణు,గురు,రవి,పోచయ్యలు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలను తొలగించిన బిజెపి నాయకులు

గజ్వేల్ టౌన్, అక్టోబరు 17 (ప్రభాతవార్త): గజ్వేల్ మండల పరిధిలోని దాతర్‌ప



బీహెచ్ఈఎల్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికి సహకరించాలి

-బిహెచ్ఇఎల్ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే

రామచంద్రాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి బీహెచ్ఈఎల్ ఉన్నతాధికారులు సహకరించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వినతి పత్రం అందచేశారు. గురువారం బీహెచ్ఈఎల్ ఈడి బరణి రాజుతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమావేశం అయ్యారు. సమస్యల పరిష్కారంలో బీహెచ్ ఈఎల్ ఎస్టేట్ అధికారులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారని ఎమ్మెల్యే ఈడి దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ పరిధిలోని ఎంఐజి 2 పరిధిలో అంతర్గత మురుగునీటికాలువ నిర్మాణ పనులకు, ఎంఐజి 2 ముఖ ద్వారం నుంచి అన్నమయ్య కాలనీ మీదుగా బిమ్యక్ వరకుగల రహదారిని మూసివేశారని వెంటన రోడ్డును తెరిపించాలన్నారు. అంతర్గత రహదారుల మరమ్మతు పనులకు అనుమతించాలన్నారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. సమస్యలను సానుకూలంగా విన్న ఈడి త్వరలోనే సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామి చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అధికారులతో కార్పొరేటర్ సమీక్ష

అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబరు 17, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, కొనసాగాల్సిన పనులపై గురువారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వార్డు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్‌నగర్ కాలనీ బస్సు రూట్‌లో సీసీ రోడ్డు, కాకతీయ నగర్‌లో సిసి రోడ్డు నిధుల మంజూరుకు, బాలవిహార్ పార్క్ పనులకు, జ్యోతినగర్‌లో బాక్స్ డ్రైన్ పనులు త్వరగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. మయూరినగర్‌లో 61.50 లక్షల రూపాయలతో సిసిరోడ్డు పనులను వారం రోజుల్లో ప్రారంభించాలన్నారు. సిద్దిపేటలోని కోమటి చెరువులా సిఎం మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో రాయసముద్రం చెరువు అభివృద్ధి చేయిస్తామని మత్స్యకారులకు హామి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇరిగేషన్ డీఈ నళిని, ఏఈ పావని, ఇంజనీరింగ్ శాఖ డీఈ నరేందర్ ఏఈ ప్రభు, నాయకులు ఎల్వర్తి మల్లేశం, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, ఈర్ల బాలరాజు, ఈర్ల జైపాల్, ఈర్ల శ్రీను, బైకన్ నవీన్, నవీన్ యాదవ్, ఈర్ల మహేష్ ఖాజా పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన పూజలో చైర్మన్ గిరిధర్‌రెడ్డి



చిరాగ్‌పల్లిలో విగ్రహ ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న సెట్విన్ చైర్మన్

జహీరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండలపరిధిలోని చిరాగ్‌పల్లిలో గురువారం శ్రీతుల్జా భవాని మాత దేవాలయంలో శ్రీపరశురాముని విగ్రహాన్ని వేద బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా ముగిసాయి. ప్రతిష్టాపన పూజలకు రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.గిరిధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిధర్‌రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ నాయకులను ఆలయ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, యువజన సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌కు తరలివెళ్లిన బిఆర్ఎస్‌వి నాయకులు

తెలంగాణభవన్‌కు తరలివెళుతున్న బిఆర్ఎస్ యువజన నాయకులు

జహీరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి యువజన విభాగం నాయకుల సమావేశానికి జహీరాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్‌వి నాయకులు, ఉద్యమకారులు జె.రవికిరణ్, రాకేష్, ఓంకార్, ఫయాజ్, మధు తరలివెళ్లారు. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం చేయనున్నారని నాయకులు వివరించారు.

మండలానికి 24 మంది కొత్త ఉపాధ్యాయులు : ఎంఇవో

సిర్గాపూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన చేసేందుకు కొత్తగా 24 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరినట్లు ఎంఈఓ నాగారం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఎంఆర్‌సి కార్యాలయంలో కొత్త ఉపాధ్యాయులు నియామక పత్రాలను సబందిత పరిశీలన అధికారిణి మంజులాదేవి, మహేందర్, సిఆర్‌పి శివకుమార్‌లు బుధవారం పరిశీలించారు. కొత్తగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు నియమించారు.



ఎంఈఓకు జాయింగ్ రిపోర్టులు అందచేస్తున్న ఉపాధ్యాయులు దృశ్యం

రైతు సేవ సహకార సంఘానికి సభ్యులే దేవుళ్లు

సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్

మాట్లాడుతున్న చైర్మన్ త్యార్ల రమేష్

పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త: రైతు సేవా సహకార సంఘానికి రైతు సభ్యులే దేవుళ్లని, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని రైతు సేవ సహకార సంఘం చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా అన్నారు. గురువారం సొసైటీ ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని అనంత పద్మనాభస్వామి ఫంక్షన్ హాల్ లో మహాజనసభను నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్‌గుప్తా మాట్లాడుతూ సంఘం ఈ ఏటా రూ.2.47కోట్ల లాభంతో నడుస్తోందని గుర్తు చేశారు. సంఘానికి సమకూరిన లాభం సంఘం సభ్యులకు 10 శాతం పంపిణీ చేస్తామన్నారు. సొసైటీ పరిధిలో నడుస్తున్న పెట్రోల్ బంక్‌ను కన్స్యూమర్ పంపు నుండి డీలర్ పంపునకు మార్చిన ఘనత మాకే దక్కుతుందన్నారు. సొసైటీ పరిధిలో రెండు కోట్లపై చిలుకు మాటిగేజ్ రుణాలు అందచేశామన్నారు. సొసైటీ పరిధిలో అన్ని రకాల రుణాలను రైతులకు అందచేసినట్లు వివరించారు. అసైన్ ల్యాండ్ రైతులకు సైతం రుణాలను త్వరలో అంద చేయనున్నట్లు ప్రకటించారు. సొసైటీ పరిధిలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రీమి సంహారక మందులు అందచేస్తున్నామన్నారు. రైతులు డీలర్ల వద్ద కాకుండా సొసైటీ పరిధిలో కొనుగోలు చేయాలని సూచించారు. సొసైటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లొంగన్న గారి మల్లన్న, ఏడుపాయల మాజీ చైర్మన్లు పబ్బతి ప్రభాకర్‌రెడ్డి, పార్వ నర్సింలు, వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు నర్సింలు, మోహన్, భీమన్న, జాఫర్, మాణెమ్మ, రైతులు పాల్గొన్నారు.

అక్కన్నపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

జిల్లాలో 470పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

రామాయంపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త : రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో బుధవారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పర్యటించారు. ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 470కి పైగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని అన్నారు. రైతులు పండించిన సన్నధాన్యంకు దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 500 బోనస్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత్‌రావు, రమేష్‌రెడ్డి, కుమార్‌సాగర్, ఎనిశెట్టి అశోక్ గుప్తా, శివప్రసాద్‌రావు, పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత...

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొలిపర్తి గ్రామానికి చెందిన ఎర్రం రాములు తండ్రి మల్లయ్య ఆరోగ్య చికిత్స కొరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్‌రావు 1,90,000 ఎల్ఓసిని అందజేయడం జరిగింది.

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కళాశాలల బంద్ విరమణ

రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబరు 17, ప్రభాతవార్త : విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కళాశాలల బంద్‌ను విరమిస్తూ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేటినుండి(శుక్రవారం) కళాశాలల యధావిధిగా నడపాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లయన్ వలిశెట్టి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజెస్ యాజమాన్యాల సంఘం టైగర్ ఆర్. కృష్ణయ్య సమక్షములో జరిపిన చర్చలు సఫలీకృతం అయ్యాయని పేర్కొన్నారు. పెండింగులో ఉన్న టోకెన్స్ రేపు రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి, రెండు మూడు రోజుల్లో విడుదల చేస్తామని హామి ఇచ్చారన్నారు. అలాగే మిగిలిన పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా వాయిదాల వారిగా విడుదల చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ప్రభుత్వం తరపున హామి ఇచ్చారని తెలిపారు. కావున విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, గ్రూప్ 1, మరియు గ్రూప్ 2 పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఇట్టి కళాశాలల బందును విరమిస్తూ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం నుండి యాదావిధిగా కళాశాలలు నడపాలని నిర్ణయించినట్లు ఆయన సత్యనారాయణ తెలిపారు.

ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించాలి

నర్సాపూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త: ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ నర్సాపూర్‌లో ప్రైవేటు డిగ్రీ, పిజీ కళశాలల యాజయాన్యం అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు నర్సాపూర్‌లో భారీ ర్యాలీ నిర్వాహించారు. ఈ సందర్భంగా కళాశాలల యాజమాన్యం అసోసియేషన్ ప్రతినిధులు ర్యాలీతో వెళ్లి ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అన్ని ప్రైవేటు కళాశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో యాజమాన్యాలు అధ్యాపకుల జీతాలు, భవనాల అద్దెలు, కరెంటు బిల్లులు యూనివర్సిటీ రుసుములు, బిల్డింగ్ టాక్స్‌లు చెల్లించడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ప్రభుత్వం దసరా పండగ వరకు ఈపీజు రియంబర్స్‌మెంట్ చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు చెల్లించ లేదన్నారు. యాజమాన్యాలు ఈ ఖర్చుల నిమిత్తం అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రియమెంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేటు డిగ్రీ పిజీ కళశాలల యాజయాన్యం అసోసియేషన్ ఈసీ మెంబర్ ఎన్ అశోక్‌కుమార్, అధ్యాపకులు సందీప్‌కుమార్, దస్తగిరి, రుషేందర్‌రెడ్డి, కృష్ణ, భూమేశ్, రాజు, హరికృష్ణ, కావ్య, అనూష, దివ్య, నవిత, ఎల్లంకీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వానికి మంచి స్పందన

వాల్దాస్ మల్లేష్‌గౌడ్

నర్సాపూర్ అక్టోబరు 17, ప్రభాతవార్త: మండలంలో బిజెపి సభ్యత్వానికి మంచి స్పందన లబిస్తుందని ఆపార్టీ నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట, తిరుమలపూర్ తదితర గ్రామాల్లో బిజెవైఎం నాయకులు వాల్దాస్ అరవింద్‌గౌడ్ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో బిజెపి పార్టీ సభ్యత్వానికి అపూర్వ స్పందన లబిస్తుందన్నారు. ఈమేరకు బిజెపి నాయకులు గ్రామాల్లో పర్యటిస్తు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు సభ్యత్వాన్ని సేకరిస్తున్నారని తెలిపారు.ఈ మేరకు గ్రామాల్లో బిజెపి సభ్యత్వ కార్యక్రమం జోరుగా సాగుతుందని రాబోయే కాలంలో నర్సాపూర్ మండలంలో బిజెపి పార్టీ మరింతగా భలోపేతం అవుతుందన్నా ఆశాభావం వాల్దాస్ మల్లేష్‌గౌడ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద్‌గౌడ్, అచ్చంపేట లో పులుకంటి మల్లేషం, చంద్రయ్య, బాగులు, గూడూరి మల్లేష, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో బిజెపి సభ్యత్వాన్ని పరిశీలించిన మల్లేష్‌గౌడ్, అరవింద్‌గౌడ్

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ రమాదేవి

రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్‌డిఓ

అల్లాదుర్గం, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మెదక్ ఆర్‌డిఓ రమాదేవి గురువారం తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను, గ్రాడ్యూయేట్ ఎంఎల్‌సి ఓట్ల ధరఖాస్తులను ఆర్‌డిఓ పరిశీలించారు. ధరణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత వ్యవధిలో భూసేకరణ మధ్య వర్తిత్వ కేసుల తనిఖీ జాబితాలను పరిశీలించారు. ఈ మీ సేవ సర్టిఫికెట్లు నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలపై ఆరా తీశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వరిని కొనుగోలు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అల్లాదుర్గంకు మంజూరైన కోర్టు భవనాన్ని సందర్శించి కార్యాలయ సిబ్బందితో సమావేశం అయి పలు సూచనలు చేశారు. 19న జరిగే కోర్టు ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమయపాలనపై నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లయ్య, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి పదాధికారుల సమావేశం.. పాల్గొన్న రమేష్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న పాపగారి రమేశ్‌గౌడ్

నర్సాపూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాధికారుల రివ్యు సమావేశంలో నర్సాపూర్ పట్టనానికి చెందిన బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి ఓబిసి అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, ఈఎస్ ఈశ్వరప్ప, నందనం దివాకర్ లు పాల్గొని ఓబిసి రాష్ట్ర నాయకులు తదితరులు పదాధికారుల సభ్యత్వాల గురించి పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ మేరకు బిజెపి సభ్యత్వాలను ఎక్కువ గా నమోదు చేయించి రాష్ట్రంలో బిజెపి పార్టీని మరితం భలోపేతం చేయాలని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ వివిద జిల్లా ఇన్చార్జులు, ఓబిసి నాయకులు తదితరులుపాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్సాపూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త: పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వెల్దుర్తి మండలం హస్టల్‌పూర్ గ్రామానికి చెందిన బత్తుల రామమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 16 వేల రూపాయిల చెక్కును, అదేవిదంగా హత్నూర మండలం సాదుల్‌నగర్ గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయిల చెక్కును, ఈ రెండు చెక్కులను కాంగ్రెస్ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్‌నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ ల చేతుల మీదుగా బాధితుడు కుమార్ అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్నగారి రవిందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్,పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ రశీద్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధనయక్షుక్షులు హరీష్‌వర్ధన్, నాయకులుఎద్దు మల్లేష్‌యాదవ్,రామాగౌడ్ తో పాటు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ. 2 కోట్ల నష్టపరిహారం చెల్లించాలి

నర్సాపూర్ అక్టోబరు 17, ప్రభాతవార్త: రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న భూనిర్వాసిత రైతులకు మార్కెట్ విలువ ప్రకారం ఎకరానికి రూ. 2 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని, లేదా భూమికి బదులు భూమి ఇవ్వాలని నర్సాపూర్ మండలపరిధిలోని రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామాల భూనిర్వాసిత రైతులు నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల్లో త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుల భూముల విలువ బయట మార్కెట్ ధర 3 కోట్లు పలుకుతున్నందున ఇందుకు తగ్గట్లుగా కనీసం రెండుకోట్ల వరకైనా నష్ట పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో మేము కోల్పోతున్న భూములకు బదులుగా భూముల ఇవ్వాలని వారు కోరారు. ఈ విషయమై భూనిర్వాసిత రైతుల యొక్క వినతిని రాష్ట్ర ముఖ్యమంనరతి దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని త్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న భూనిర్వాసితా రైతులు కోరారు. ఈవిషయమై ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ డవిజన్ పరిధిలో గల 16 గ్రామాల్లో త్రిబుల్ ఆర్ రోడ్డుకు సంబంధించిన అవార్డు ప్రక్రియ పూర్తి కావచ్చిందని తెలిపారు. ఈ విషయంలో రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామస్తులు తమకు సహకరించాలన్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి భూనిర్వాసిత రైతులుకు న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న భూనిర్వాసిత రైతులు

ఏడుపాయల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మెదక్ ఆర్డీఓ రమాదేవి

హైకోర్టు జడ్జి పర్యటన.. ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకునేందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ విజయ్‌సేన్‌రెడ్డి శనివారం హాజరవుతున్నదృష్ట్యా చేపడుతున్న ఏర్పాట్లను గురువారం ఆర్‌డిఓ రమాదేవి గురువారం పరిశీలించారు. న్యాయమూర్తి వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఆర్‌డిఓ పోలీసు, రెవెన్యూ, ఆలయ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆర్‌డిఓ వెంట డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఐ నాగరాజు ఉన్నారు.

ఏడుపాయల్లో ఘనంగా పల్లకి సేవ

పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ సన్నిధిలో పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని పల్లకి సేవను నిర్వహించారు.అందంగా అలంకరించిన పల్లకిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని భజనలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులతోపాటు ఈఓ చంద్రశేఖర్, సిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, రవికుమార్, మహేష్, నరేష్, యాదగిరి, ఆయా ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

పాపన్నపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలో 300 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 12 మందికి లోపం ఉందని వైద్యులు శ్యామ్‌రావు తెలిపారు. అవసరమైన వారికి కంటి అద్దాలు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, ఉపాధ్యాయులు వెంకటేశం, ప్రవీణ్, వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణకాంత్, మంగ నర్సింలు, యాదయ్య, పద్మ, రజిత పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

సిర్గాపూర్, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని గర్జేగాం గ్రామంలో ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో బుధవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ముదిరాజ్ భవన్‌లో సాంప్రదాయ జాగరణ భజనలు చేపట్టారు. అంతకుముందు గ్రామస్థులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. జయంతి వేడుకలు బాబురావుమహారాజ్, యాదవరావుల ఆధ్వర్యంలో భజనలు చేపడుతున్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో...

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి జయంతి వేడుకలను అధికారులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి అధికారులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మల్సూర్ నాయక్, ఎంపిఓ బ్రహ్మాంచారి, ఎపిఓ బస్వరాజ్, నాయకులు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం తహసీల్దార్ కార్యాలయంలో...

వాల్మీకిమహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్

కొల్చారం, అక్టోబరు 17 ప్రభాతవార్త: వాల్మీకి మహర్షి సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కొల్చారం తహసీల్దార్ గఫార్ మియా అన్నారు. గురువారం కొల్చారం తహసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి తహశీల్దార్ గఫార్‌మియాతో పాటు సిబ్బంది, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గఫార్ మియా మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సేవలు అద్భుతం అని, ఆయన సేవలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల